క్లుప్తంగా

దుకాణాలకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

టెక్కలి: టెక్కలి డివిజన్ కార్మిక శాఖా పరిధిని అన్ని దుకాణ సముదాయాలకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సహాయ కార్మిక కమిషనర్ జి.ఎల్లాజీరావు సూచించారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్న వారంతా రెన్యువల్ చేసుకోవాలన్నారు. ఈ నెలాఖరులోగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని చెప్పారు.

ఎంఈవోకు సత్కారం



ఎంఈవో అప్పారావును సత్కరిస్తున్న ఎంపీపీ పుష్ప, ఉపాధ్యాయులు

ఇచ్ఛాపురం రూరల్: ఉద్యోగి తన బాధ్యతలను సక్రమంగా నిర్వహించడంతోనే సరైన గుర్తింపు లభిస్తోందని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. మండల విద్యాశాఖాధికారిగా కురమాన అప్పారావు వరుసగా రెండేళ్ల జిల్లా ఉత్తమ అధికారి అవార్డు తీసుకున్న సందర్భంగా బుధవారం కె.శాసనాం ఉన్నత పాఠశాలలో ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ కారంగి త్రినాథ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, ప్రధానోపాధ్యాయుడు బి.చిరంజీవి, ఉపాధ్యాయులు ఉన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న వసంతరెడ్డి

సంతబొమ్మాళి: గ్రామాల అభివద్దే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి అన్నారు. నర్సాపురం పంచాయతీ మాలనరసాపురం గ్రామంలో జెడ్పీ నిధులు రూ. ఐదు లక్షలతో శ్మశానవాటికకు నిర్మించనున్న రోడ్డు పనులను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రెండుకళ్లన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దుక్క భూషణ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం.అప్పారావు, జానకీరావు, కూరాకుల అప్పారావు ఉన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేత



విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న నాయకులు

పలాస: రెంటికోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను బుధవారం పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ శాసనపురి తిరుమలరావు, జేఏసీ కన్వీనరు దువ్వాడ రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు మద్దతుగా నిలవాలి



మాట్లాడుతున్న శిష్టు గోపి

కాశీబుగ్గ: అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలందరూ అండగా నిలవాలని వైఎస్సార్‌సీపీ పట్టణ అధికార ప్రతినిధి శిష్టు గోపి అన్నారు. మున్సిపాలిటీ 19వవార్డు సూదికొండ ప్రాంతంలోని ప్రజలంతా వైఎస్సార్‌సీపీలోనే ఉన్నారన్నారు. అంబేడ్కర్‌నగర్ ప్రజలతో బుధవారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సీఎం జగన్ హయాంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందని చెప్పారు. మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును రానున్న ఎన్నికల్లో గెలిపించుకోవాలన్నారు. సూదికొండ, అంబేడ్కర్‌నగర్ ప్రజలు పాలొన్నారు.

'ఆదిత్య'లో వార్షిక క్రీడలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న నాగేశ్వరరావు

టెక్కలి: క్రీడలతో మానసిక ఉల్లాసం మెరుగుపడుతుందని టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు అన్నారు. కళాశాలలో 2కె24 వార్షిక క్రీడలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడమే కాకుండా మానసిక ఉల్లాసం కోసం క్రీడలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 29వ తేదీ వరకు క్రీడలు జరుగుతాయన్నారు. ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్‌లు డి.విజయ్ కుమార్, డి.ఆజాద్, బి.వి.రమణ, ఎం.మన్మథరావు, డి.శ్రీరాములు, యు.డి.ప్రసన్న, పీడీలు పి.మురళీధర్, ఎస్.లక్ష్మణమూర్తి, టి.మురళీమోహన్, జె.తేజేశ్వరి పాల్గొన్నారు.

సంక్షేమానికి చిరునామా సీఎం జగన్



మహిళకు బ్రోచర్ అందిస్తున్న చైర్‌పర్సన్ పిరియా విజయ, సాయిరాజ్

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- తులసిగాంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

ఇచ్ఛాపురం రూరల్: ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమానికి చిరునామా మారారని జెడ్పీ చైర్‌పర్సన్, ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి పిరియా విజయ అన్నారు. తులసీగాం గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'180వ రోజు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇంటింటికీ సంక్షేమాన్ని వివరించి బ్రోచర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా, అర్హతే ప్రామాణికంగా ప్రతీ ఇంటికి ప్రభుత్వ పథకాలను అందజేస్తున్న ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతోందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీనియర్ టీడీపీ నాయకురాలు కొయ్య సావిత్రమ్మ, డొంబురు కుటుంబసభ్యులు వైఎస్సార్‌సీపీలో చేరగా వారికి కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, ఎంపీపీలు బోర పుష్ప, పైలా దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు పి.రాజశేఖరరెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఎన్.బాబూరావు, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి సల్ల దేవరాజు, జేసీఎస్ కన్వీనర్లు ఆశి పురుషోత్తమరెడ్డి, సాలిన ఢిల్లీ, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, సర్పంచ్ ఇసురు తులసీరాం, ఎంపీటీసీ సభ్యురాలు మరడ కుమారి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దక్కత నూకయ్యరెడ్డి, చాట్ల తులసీదాసురెడ్డి, ఆశి కృష్ణారెడ్డి, ఇసురు యాదవరావు, ఇసురు పరుశురాం, నీలాపు ఢిల్లీ ఉన్నారు.



సావిత్రమ్మ కుటుంబ సభ్యులకు పార్టీ కండువా వేస్తున్న నాయకులు

రూర్బన్ పనులు వేగవంతం



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

సోంపేట: సోంపేట మండలంలో రూర్బన్ నిధులతో జరుగుతున్న పనులను త్వరగా పూర్తి చేయాలని రూర్బన్ క్లస్టర్ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. సోంపేట మేజర్ పంచాయతీలో జరుగుతున్న పనులను మరోఅధికారి వినోద్‌కుమార్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. అనంతరం డివిజన్, మండలస్థాయి ఇంజినీరింగ్ అధికారులతో ఎంపీపీ నిమ్మన దాస్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రూర్బన్ పనుల ప్రగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. మార్చిలోగా పనులు పూర్తిచేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు సూచించారు. ఈ సందర్భంగా రూర్బన్ అధికారులను ఎంపీపీ నిమ్మన దాస్ దుశ్శాలువతో సన్మానించారు. సమావేశంలో ఎంపీడీవో బెందాళం వెంకటరమణ, పీఐయూ డీఈ రామకృష్ణ, జేఈ ధనుంజయ, పంచాయతీరాజ్ ఏఈ రమేష్, ఎంపీటీసీ సభ్యులు పాడుగు కామేష్, బుద్దాన శ్రీకృష్ణ, మడ్డు ఈశ్వరరావు, శంకర్, సూరాడ పాపారావు, తామాడ శేఖర్ ఉన్నారు.

కులగణనతో సామాజిక న్యాయం



మాట్లాడుతున్న కిశోర్‌కుమార్

టెక్కలి: కులగణనతో సామాజిక న్యాయం జరుగుతుందని, రాష్ట్రం బాటలోనే దేశ వ్యాప్తంగా కులగణన జరిగే విధంగా కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిశోర్‌కుమార్ అన్నారు. 'కులగణన -సామాజిక న్యాయం'అనే అంశంపై బుధవారం టెక్కలిలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులగణన వలన అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం మాత్రం మతగణన చేస్తోందని మండిపడ్డారు. కార్యక్రమంలో కె.దాలయ్య, టి.వైకుంఠరావు, పి.గణపతిరావు, కె.కుమారస్వామి, వై.గణపతిరావు, పి.ధర్మారావు, బి.శంకరరావు ఉన్నారు.

అన్నివర్గాల అభివృద్ధే ధ్యేయం



బలరాంపురంలో సామాజిక భవనానికి భూమిపూజ చేస్తున్న విజయ, సాయిరాజ్

ఇచ్ఛాపురం రూరల్: అన్నివర్గాల వారు అభివృద్ధి చెందాలన్నదే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం జెడ్పీ చైర్‌పర్సన్, ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి పిరియా విజయ అన్నారు. మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్‌తో కలసి మండలంలో పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. బలరాంపురంలో జెడ్పీ నిధులు రూ.5 లక్షలతో సామాజిక భవనం, అదే గ్రామం ఆంజనేయ వీధిలో ఉపాధి నిధులు రూ.5 లక్షలతో సీసీ రోడ్డు పనులు, ఇన్నేసుపేటలో ఎంపీపీ నిధులు రూ.5 లక్షలతో రక్షణగోడ నిర్మాణ పనులకు, అదే గ్రామంలో జెడ్పీ నిధులు రూ.5 లక్షలతో సింహద్వారం పనులకు, తులసిగాంలో ఎంపీపీ నిధులు రూ.5 లక్షతో రజకుల సామాజిక భవనం నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఇచ్ఛాపురం, కంచిలి ఎంపీపీలు బోర పుష్ప, పైల దేవదాస్రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు నారాయణమ్మ, వైస్ ఎంపీపీ డి.వివేకానందరెడి, మరడ కుమారీ, దుక్క ధనలక్ష్మి, ఇసురు తులసీరాం, మరడ వలసయ్య, కారంగి త్రినాథ్‌రెడ్డి తదితరులున్నారు.

రమాబాయికి ఘనంగా నివాళులు



రమాబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

సోంపేట: జైభీమ్ సేన ఆధ్వర్యంలో జైభీమ్ సేన సోంపేట కార్యాలయంలో బుధవారం రమాబాయి అంబేడ్కర్ 126వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భగా రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సాధించిన విజయంలో రమాబాయి కీలక పాత్ర పోషించారని నాయకులు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో జైభీమ్ సేన వ్యవస్థాపకుడు డాక్టర్ నగిరి మోహనరావు, జిల్లా అధ్యక్షుడు బుష్క ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి డొప్ప వెంకటరావు, సభ్యులు సూర్యనారాయణ, తులసయ్య ఉన్నారు.

లోక్ అదాలత్‌పై అవగాహన కల్పించాలి



మాట్లాడుతున్న ప్రసన్నలత

టెక్కలి: మార్చి తొమ్మిదో తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌పై కక్షిదారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని టెక్కలి ఇన్‌చార్జి జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్.ప్రసన్నలత అన్నారు. బుధవారం స్థానిక కోర్టు ఆవరణలో న్యాయవాదులు, పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. రాజీ చేసుకోవడానికి అనుకూలమైన వివిధ కేసులపై దృష్టి సారించి ఆయా కక్షిదారులకు విముక్తి కలిగేలా చూడాలని సూచించారు. లోక్ అదాలత్‌లో సివిల్ కేసులు పరిష్కారమైతే కోర్టు ఫీజును వాపసుగా ఇస్తామన్నారు. సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.వివేకానంద, ఏజీపీ జి.కృష్ణారావు, ఏపీపీ హరిప్రియ ఉన్నారు.

చురుగ్గా ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్లు



అక్కుపల్లిలో రిజిస్ట్రేషన్లను పరిశీలిస్తున్న గిరిరాజ్

వజ్రపుకొత్తూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పేదలకు ఇచ్చిన ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ మండలంలో చురుగ్గా సాగుతుంది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మండలానికి సంబంధించి 1190 మంది పేదలకు ఇంటి పట్టాలను అందించగా కేవలం ఐదు రోజుల వ్యవధిలోనే 493 ఇళ్ల పట్టాలను రిజిస్ట్రేషన్ పూర్తి చేసినట్లు డిప్యూటీ తహసీల్దార్ వాయిలపల్లి గిరిరాజ్ తెలిపారు. అక్కుపల్లి, గుణుపల్లి గ్రామ సచివాలయల్లో పర్యటించి రిజిస్ట్రేషన్ కార్యాక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బంది, లబ్ధిదారులతో మాట్లాడుతూ.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్లను పక్కాగా సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. రెవెన్యూ అధికారులు ఇందిరా ప్రియదర్శిని,గ్రామ సచివాలయసిబ్బంది ఉన్నారు.

బడ్జెట్‌పై ఎవరేమన్నారంటే..

టెక్కలి: రాష్ట్ర శాసనసభలో బుధవారం ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌పై పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్రభుత్వ సుపరి పాలనకు ఈ బడ్జెట్ దోహదం చేస్తోందన్నారు.

జనరంజకమైన బడ్జెట్..



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సారథ్యంలో ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ జనరంజకంగా ఉంది. సంక్షేమం, అభివృద్ధి, గ్రామ సుపరిపాలన, మహిళా, రైతు ప్రగతి దిశగా అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా బడ్జెట్ ఉంది. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ అన్ని వర్గాలకు ఆమోదయోగ్యం.

–పేరాడ తిలక్, వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి

ఆసక్తికర బడ్జెట్..



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో మంత్రి రాజేంద్రనాథ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు సంక్షేమకరంగా ఉంది. ముఖ్యంగా ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ఆసక్తికరంగా ఉంది.

–దువ్వాడ శ్రీనివాస్, ఎమ్మెల్సీ, టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి

14న సామూహిక అక్షరాభ్యాసం

కోటబొమ్మాళి: కొత్తపేట శివకేశవ క్షేత్రంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో ఈనెల 14వ తేదీన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అర్చకుడు గౌరీశంకరశర్మ బుధవారం తెలిపారు. అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొనదలచిన తల్లిదండ్రులు ముందుగా ఆలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

11న మండల సర్వసభ్య సమావేశం

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి మండల సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 11వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వై.పద్మజ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ రోణంకి ఉమ అధ్యక్షతన జరగనున్న సమావేశానికి సభ్యులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

విద్యార్థుల శ్రమదానం



శ్రమదానం చేస్తున్న విద్యార్థినులు

కంచిలి: మండపల్లి గ్రామంలోని సీతయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమం ఆవరణలో అవయవదాత దివంగత మల్లారెడ్డి కిరణ్‌చంద్ జ్ఞాపకార్థం నిర్మిస్తున్న దివ్యాంగ చిన్నారుల పునరావాస కేంద్రం నిర్మాణపనుల్లో పలు పాఠశాలల విద్యార్థులు బుధవారం శ్రమదానం చేశారు. సోంపేట ఏపీమోడల్ స్కూల్ విద్యార్థులు రూ. ఆరు వేలు ఆర్థిక సాయం అందించడంతోపాటు నిర్మాణ పనుల్లో భాగస్వాములయ్యారు. వీరితోపాటు బాయ్స్, గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులు కూడా సాయం అందించారు.

ఎంపీడీవోకు సన్మానం

పలాస: పలాస ఎంపీడీవోగా పనిచేసి విజయనగరం జిల్లా బలిజిపేటకు బదిలీపై వెళ్తున్న ఎస్.రమేష్‌నాయుడును కార్యాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు బుధవారం సత్కరించారు. అతని సేవలను కొనియాడారు. ఎంపీపీ ఉంగ ప్రవీణ, సాయిక్రిష్ణ, నూతన ఎంపీడీవో మెట్ట వైకుంఠరావు ఉన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

నందిగాం: నందిగాం మండల కేంద్రంలో బుధవారం పలు రోడ్డు పనులకు ఎంపీపీ నడుపూరి శ్రీరాంమూర్తి శంకుస్థాపన చేశారు. దిగువ బీసీ కాలనీలో కాలువలు, సీసీ రోడ్లకు పంచాయతీ నిధులతో చేపట్టనున్న పనులకు భూమి పూజ చేశారు. జేసీఎస్ కన్వీనర్ జె.జయరాం, ఎంపీటీసీ సభ్యుడు విష్ణు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుల పరామర్శ

ఇచ్ఛాపురం రూరల్: జగన్నాథపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు పంది మధు తల్లి బాగమ్మ ఇటీవల చనిపోయారు. దీంతో మధు కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, వైఎస్సార్‌సీపీ నాయకులు బుధవారం పరామర్శించారు. ఎంపీపీలు బోర పుష్ప, పైలా దేవదాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దక్కత నూకయ్యరెడ్డి ఉన్నారు.

ప్రజారోగ్యానికి పెద్దపీట



రోగులకు మందుల కిట్ అందజేస్తున్న స్వర్ణమణి

ఇచ్ఛాపురం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తోందని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి అన్నారు. పురపాలకసంఘం పరిధిలోని బ్రాహ్మణవీధి మున్సిపల్ ఒరియా ప్రాథమిక పాఠశాల ఆవరణలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న సీఎం జగన్‌కు అన్నివర్గాలకు చెందిన ప్రజలు అండగా నిలుస్తారన్నారు. వైద్య శిబిరానికి 474 మంది హాజరయ్యారు. వీరిలో 370 మందికి బీపీ, ఆరుగురికి ఈసీజీ, 62 మందికి కంటి పరీక్షలు చేయడంతో పాటు రక్తపరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు ప్రకాశరావుపట్నాయక్, కౌన్సిలర్లు, పార్టీ నేతలు పి.మధుమూర్తి, బి.జగన్, లాబాల శంకర్, నీలాపు ఢిల్లీ, లక్ష్మణ్, సోమేష్, సత్యం, వైద్యులు ఎం.అఖిల్ మనోహర్, బి.శ్రీకన్య, సీహెచ్ ప్రమీల, కె.సాయిమనోజ్, ఆర్.శ్రీను, వైద్య సిబ్బంది రాఘవ ఉన్నారు.

ఆస్పత్రి ప్రసవాలు పెరగాలి



సిబ్బందితో సమావేశమైన ప్రసాదరావు

వజ్రపుకొత్తూరు: ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు పెంచేలా వైద్యసిబ్బంది, వైద్యులు కృషి చేయాలని టెక్కలి డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఎం.ప్రసాదరావు అన్నారు. వెంకటాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం సందర్శించారు. అనంతరం సిబ్బందితో సమావేశమయ్యారు. పీహెచ్‌లో అమలవుతున్న వివిధ జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమాల తీరు తెన్నులను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ ద్వారా అందుతున్న ఉచిత మందుల నిర్వహణలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నూతనంగా ప్రారంభించిన ఆస్పత్రిలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి దృష్టికి తీసుకెళతానన్నారు. డాక్టర్ అంజలి, డాక్టర్ దేవి, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వాన సురేష్, ఈవో వెంకటరావు, అనురాధ ఉన్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



బూరగాం గ్రామస్తులతో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ విజయ, సాయిరాజ్

కంచిలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తోనే రాష్ట్రం పూర్తిస్థాయిలో అభివృద్ధి సాధిస్తోందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్ అన్నారు. బూరగాం, శాసనాం పంచాయతీల్లో బుధవారం పర్యటించి స్థానికులతో సమావేశమయ్యారు. ఈ గ్రామాల్లో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. సగంలో మిగిలిన పనులను సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకొంటున్నామని చెప్పారు. అర్హులై పథకాలు అందనివారు ఎవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, మండల జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్, శాసనాం, గోకర్ణపురం సర్పంచ్‌లు గుడ్డిపద్ర వేణు, యారడి ఆనందరావు, ఎంపీటీసీ సభ్యుడు దుర్గాసి మాధవరావు, మడ్డు ఢిల్లమ్మ, నాయకులు దుర్గాసి ధర్మారావు, మడ్డు వెంకటరావు ఉన్నారు.

లింగనిర్ధారణ చట్టరీత్యా నేరం



మాట్లాడుతున్న సూర్యనారాయణ

పలాస: సమాజంలో లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని డిప్యూటీ డీఎంహెచ్‌వో జె.సూర్యనారాయణ అన్నారు. పలాస ఆర్డీవో కార్యాలయంలో బుధవారం పీడీపీఎన్‌డీటీ-1994 చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ ఎం.ప్రసాదరావు మాట్లాడుతూ.. లింగనిర్ధారణ చట్టరీత్యా నేరమని, ఆడ, మగ నిష్పత్తిని అందరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. శారీరక, మానసిక హింస చేయరాదన్నారు. కార్యక్రమంలో డాక్టరు తమ్మినేని పాపినాయుడు, జె.సూర్యనారాయణ, ఎస్సై ఎం.వెంకటరావు, డాక్టరు బి.గౌతమి, గ్రీన్ ఆర్మీ అధ్యక్షుడు బోనెల గోపాలరావు, వి.సురేష్‌కుమార్, వెంకటేశ్వర్లు, రుషికేశ్వరరావు, సీతారామ్మూర్తి, బెందాల శివప్రసాద్ ఉన్నారు.

మంత్రిని విమర్శించే అర్హత టీడీపీకి లేదు

- వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సూర్యారావు



మాట్లాడుతున్న సూర్యారావు

మందస: ప్రజలను దోచుకుతిన్న టీడీపీ నాయకులకు మంత్రి సీదిరి అప్పలరాజును, వైఎస్సార్‌సీపీని విమర్శించే అర్హత లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, మందస పీఏసీఎస్ చైర్మన్ అగ్గున్న సూర్యారావు అన్నారు. మందసలో బుధవారం ఆయన మాట్లాడుతూ.. టీడీపీ నాయకుల ఆస్తులే అక్రమమన్నారు. ఆ పార్టీ నాయకుడు విఠల్‌కు మంత్రి అప్పలరాజు గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. టీడీపీ నాయకులు గతంలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని, అక్రమంగా సంపాదించడం అలవాటు పడ్డారన్నారు. విఠల్ కౌంటర్లు తెరిచి, వాటి ద్వారా అక్రమంగా ఎంత సంపాదించారో అందరికీ తెలుసునన్నారు. పలాస నియోజకవర్గంలో టీడీపీ విచిత్ర ధోరణి చూసి, ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. ఇటీవల పలాసలో పెద్ద ఎత్తున 300 వైశ్యుల కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరడంతో టీడీపీ నాయకత్వానికి, గౌతు కుటుంబానికి దడ పట్టుకుందన్నారు. మంత్రి అప్పలరాజు చేస్తున్న ప్రజాసేవకు ప్రజలు మెచ్చి, ఆయన అడుగుజాడల్లో నడుస్తున్నారన్నారు. గతంలో అప్పటి ఎంఎల్‌ఏ గౌతు శివాజీ అల్లుడు గిల్లుడుతో ప్రత్యక్షంగా నరకం అనుభవించిన వారంతా మీడియా ముఖంగా వారి ఆవేదనను చెప్పారన్నారు. ఐదేళ్ల జగనన్న పాలనలో రెండేళ్ల కరోనా విలయంతో విలవిల్లాడిన ఆంధ్రప్రదేశ్ కష్టాలను తట్టుకుని, అభివృద్ధి బాటన పయనిస్తోందన్నారు. పలాస నియోజకవర్గంలో మారుమూల ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందాయన్నారు.

108 వాహనాల పరిశీలన



ఇచ్ఛాపురం: వాహనాన్ని పరిశీలిస్తున్న జగన్నాథరావు

ఇచ్ఛాపురం: పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆస్పత్రి ఆవరణలో ఉన్న 108 వాహనాలను ఆపరేషనల్ ఎగ్జిక్యూటివ్ అధికారి జి.జగన్నాథరావు బుధవారం పరిశీలించారు. రోగులను వాహనాల్లో ఆస్పత్రికి తరలించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించి సూచనలిచ్చారు. సిబ్బంది యు.బాలకృష్ణ, కృష్ణ, వి.గోవిందరావు, ఎల్.సూరిబాబు ఉన్నారు.

కవిటి: స్థానికంగా ఉన్న 108 వాహనాన్ని డివిజన్ అధికారి జి.జగన్నాథరావు పరిశీలించారు. రికార్డులపై ఆరా తీశారు. వాహనాన్ని శుభ్రంగా ఉంచాలని సిబ్బంది రమణారావుకు సూచించారు.